క్లుప్తంగా

వాణిజ్య విభాగం అధ్యక్షునిగా 'మిత్తింటి'



కారెంపూడి: వైఎస్సార్‌సీపీ కారెంపూడి మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా కారెంపూడికి చెందిన ప్రముఖ వ్యాపారి మిత్తింటి సాంబశివ రావు నియమితులయ్యారు. వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సాంబశివరావుకు నియామక పత్రాన్ని బుధవారం అందించారు. ఈ సందర్భంగా కారెంపూడి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభుత్వ విప్ పీఆర్కేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెలుగూరి శేషారావు, సూరె అంకారావు, చీతిరాల కోటేశ్వరరావు, సూరె సుబ్రమణ్యం, ఆతుకూరి గోపి, గుండా శ్రీనివాసరావు, కరాలపాటి సుబ్బారావు, కొత్తా బ్రహ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యండి



దాచేపల్లి : మండలంలోని గామాలపాడులో మేమంతా సిద్ధం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ సంకురాత్రి వీరయ్య, ఎంపీటీసీ షేక్ ఆదాంసాహెబ్, ఉప సర్పంచ్ షేక్ పెదహుస్సేన్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాలను వివరించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కాసు మహేష్‌రెడ్డి, ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ చాప శేషయ్య, నాయకులు పోతే సుధీర్, జంగా నారాయణ, యలగాల నరసింహారావు, గంగయ్య, సంకురాత్రి సుబ్బారావు, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటల్లో నిజం లేదు



గురజాల : చంద్రబాబునాయుడు మాటల్లో ఏ మాత్రం నిజం లేదని అన్ని అబద్ధాలే అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ)లు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు.. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు అందుకే ఆలస్యం అయింది అన్న మాటలను వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మార్చి నెల పూర్తయిన తరువాత 1వ తేదీ సంవత్సరం ప్రారంభం కింద బ్యాంకులు పనిచేయవని 2వ తేదీ డబ్బులు తీసుకుని 3వ తేదీ పంపిణీ చేయడం జరుగుతుందని ఈ విషయం చంద్రబాబుకు తెలియకపోవడం సిగ్గుచేటన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థలను తీసుకువచ్చి పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడం జరిగిందన్నారు. వలంటీర్ వ్యవస్థపై మొదటి నుంచి చంద్రబాబు టీం విషం చిమ్ముతున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నిరు పేదలకు సంక్షేమ పథకాలు అందించడం చంద్రబాబుకు ఇష్టం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు టీంకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ షేక్ బడేజానీ, సీనియర్ నాయకులు కొమ్మినేని బుజ్జి, మన్నెం ప్రసాద్‌రావు, మాజీ ఎంపీపీ వి.అమరారెడ్డి, మంచి అంజి, డి.లింగయ్య తదితరులున్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వి.మురళీకృష్ణ అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని, ఈసీ నియమావళిని అభ్యర్థులు పాటించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రచారానికి సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 15 వరకు 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందస్తుగా ఫారం–12డీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో ఏఆర్‌వోలు మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, తహసీల్దార్లు సీహెచ్ ఉష (సత్తెనపల్లి), పీ శింగారావు (ముప్పాళ్ళ), ఎల్.లక్ష్మీనారాయణ (నకరికల్లు), ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ బోస్‌బాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

చంద్రబాబు అండ్ కో కుట్రపై ఆగ్రహం

- దాదాపు ఐదేళ్ల తరువాత గడప దాటుతున్న అవ్వాతాతలు
- మండుటెండల్లో పడిగాపులు కాస్తున్న పింఛన్‌దారులు
- పింఛన్ల కోసం అవస్థలు పడుతున్న వృద్ధులు, దివ్యాంగులు
- చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలపై మండిపడుతున్న పింఛన్‌దారులు



కొత్తపల్లి గ్రామ సచివాలయం వద్ద..



పిన్నెల్లిలో పింఛన్ కోసం ఎదురు చూస్తున్న పింఛన్‌దారులు



విజయపురిసౌత్ సచివాలయంలో..



దాచేపల్లిలో పింఛన్ కోసం వేచి ఉన్న వృద్ధులు



బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయం వద్ద..



కేసానుపల్లిలో సచివాలయం వద్ద..

మాచర్లరూరల్, దాచేపల్లి, పిడుగురాళ్ల రూరల్, మాచవరం, వెల్దుర్తి: ప్రతి నెలా 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగికి జీతమందినట్లుగా పింఛన్ అందుకునే అవ్వాతాతలకు పింఛన్ రాకుండా అడ్డుపడ్డ టీడీపీ కూటమి కుట్రపై పింఛన్‌దారుల ఆగ్రహావేశాలు వెల్లివిరుస్తున్నాయి. ఏ గ్రామంలో, ఏ ఇంటిలో చూసినా అవ్వాతాతలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు చంద్రబాబు కుట్రపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు పరిపాలనలో ఏ ఒక్క రోజూ సక్రమంగా పింఛన్ అందించలేదు. ఏం పోయేకాలమొచ్చిందో పింఛన్ రాకుండా చేశాడు కదయ్యా అంటూ శాపనార్థాలు పెడుతున్నారు. చంద్రబాబు కుట్రతో మళ్లీ పాత రోజులు వచ్చాయని గుర్తు చేసుకుంటున్నారు. వీరిలో నడవలేని వారు, కాలు, చెయ్యి పనిచేయని వారు, మాటలు రాని వారు, 90 శాతం అవయవాలు పనిచేయని దివ్యాంగులు, గడప దాటి బయటకు రాలేని ఒంటరి మహిళలున్నారు. చంద్రబాబు కుట్ర వలన ఇప్పుడు వీరందరూ బయటకు వచ్చి ఇబ్బందులు పడుతూ కన్నీరు పెడుతున్నారు.

పెన్షన్ల కోసం తిప్పలు

సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. ప్రతి నెల 1వ తేదిన సూర్యుడు రాకముందే తలుపుతట్టి వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లతో పాటు వివిధ రకాల సంక్షేమ పథకాలకు సంబంధించిన వాటిని ఇంటి వద్దకే వచ్చి వలింటీర్లు అందిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ వలంటీర్ల ద్వారా పెన్షన్‌లు పంపిణీ చేయవద్దని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటంతో వలంటీర్ల ద్వారా పంపిణీ కార్యక్రమం నిలిపివేశారు. అయితే ఇప్పుడు మేము దుమావత్ రాములు నాయక్, జొన్నగిరి అంజి, కంతానాయక్, మండ్లి ఈరమ్మలు దావుపల్లి నుంచి శిరిగిరిపాడు 2 సచివాలయానికి రావాలంటే 12 కి.మీల దూరం ప్రయాణించాల్సి ఉంది. వీరు సచివాలయానికి రావాలంటే ప్రత్యేకంగా ఆటోను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. ఒక్కొక్కరికి ప్రత్యేక ఆటోను ఏర్పాటు చేసుకుంటే రాను పోను రూ.300 చెల్లించాల్సి ఉంది. వీరిని ప్రత్యేకంగా సచివాలయానికి తీసుకెళ్లి పెన్షన్ తెచ్చుకోవాలి. నిమ్మల కాశమ్మ హనుమాపురం తండా నుంచి గంగలకుంట సచివాలయానికి మనుషులు ఎత్తుకొని తీసుకురావాలి.



కంతానాయక్



కేతావత్ అంజినాయక్



దుమావత్ రాములు

చంద్రబాబు ఎంత పనిచేశావయ్యా..



14 సంవత్సరాల సీఎం పాలన చేశానని చెప్పుకొనే నీవు చెప్పుకో దగ్గ ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని చేయలేదు. జగనన్న సీఎం అయిన తరువాత ఇన్ని సంవత్సరాలు పెన్షన్ గురించి ఆలోచించలేదు. ప్రతి నెల 1వ తేదీన వలంటీర్ ఇంటి కొచ్చి పింఛన్ ఇచ్చేవాడు. చంద్రబాబు చేసిన పని వల్ల నేడు పింఛన్ తీసుకునే వారంతా భయపడుతున్నారు. మాలాంటి వారికి ఇంటికొచ్చి ఎవరు పింఛన్ ఇస్తారు.. ఎవరిని అడగాలో అర్థం కావటం లేదు.

– ఆలేటి లింగమ్మ, కొత్తపల్లి గ్రామం

పింఛన్‌దారులు పడిన ఇబ్బందులు వారి మాటల్లోనే...

ఆయాసంతో చచ్చి పోతాననుకున్నా..



ప్రతి నెల ఇంటి వద్దనే వలంటీర్ పింఛన్ ఇచ్చాడు. ఇప్పుడు సచివాలయం వద్ద ఇస్తామని చెప్పటంతో మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చా. నడుస్తుంటే ఆయాసంతో చచ్చిపోతాననుకున్నా. ఈ వయస్సులో మమ్మల్ని ఇబ్బంది పెట్టి చంద్రబాబు ఏమి సాధించాలని అనుకుంటున్నారో అర్థం కావటం లేదు. వృద్ధాప్యంలో ఉన్న మాపై ఎందుకు ఇంత కక్ష. మేము చేసిన నేరం ఏంటి. అయ్యా మేము సచివాలయం వద్దకి రాలేము. ఈ కష్టాల నుంచి మమ్మల్ని తప్పించండి.

– మందపాటి మస్తానమ్మ, ఇరికేపల్లి

పుట్టగతులుండవ్..



ఐదేళ్ల నుంచి కడుపులో నీళ్లు కదలకుండా ఉదయాన్నే ఇంటి వద్దకు వలంటీర్ వచ్చి పింఛన్ డబ్బులు ఇస్తున్నాడు. ఇప్పుడు సచివాలయం వద్ద ఇస్తామంటున్నారు. గతంలో మాదిరిగానే ఇంటి వద్దనే పింఛన్ ఇవ్వవచ్చు కదా.. మాలాంటి వాళ్ల జీవితాలతో ఆడుకుంటే పుట్టగతులుండవు..మమ్మల్ని ఈ వయస్సులో ప్రశాంతంగా బతకనివ్వరా..మీ స్వార్థ రాజకీయం కోసం మమ్మల్ని బలిచేస్తారా.. ప్రభుత్వం, పెద్దలు ఆలోచించాలి. గతంలో మాదిరిగానే ఇంటి వద్దకే పింఛన్ పంపించాలి.

– కుంచాల వెంకటేశ్వర్లు, నారాయణపురం

ఇంత దుర్మార్గం చేసి ఏమి మూటగట్టుకుంటావ్..



ఎర్రటి ఎండలో కిలోమీటరున్నర నడిచి సచివాలయానికి వచ్చా. ఎండలో నడుస్తుంటే కళ్లు తిరిగి కిందపడబోతే నా పక్కన ఉన్న వాళ్లు పట్టుకున్నారు. ఇంటి వద్ద పింఛన్ ఇవ్వకుండా చేసి ఏమి మూటకట్టుకోవాలని అనుకుంటున్నారు. మీ పంతాలు.. మీ రాజకీయాలు మాపైనా చేసేది. టీడీపీ నాయకులకు ఇది మంచి పద్ధతి కాదు. ఇంటి వద్దనే పింఛన్ ఇచ్చేలా చూడాలి. ఏంది ఇంతటి దుర్మార్గం. మేమంతా ఈ కుట్ర ఎవరు చేశారో తెలుసుకున్నాం. ఓటు ద్వారా గుణపాఠం చెబుతాం.

– గద్దల జ్ఞానమ్మ, అంజనాపురం

నా పింఛన్ ఇంటికే తెచ్చి ఇవ్వాలి..



నాకు రెండు కాళ్లు చచ్చుబడ్డాయి. అడుగుతీసి అడుగు వేయాలంటే మా అమ్మ సాయం తీసుకుంటాను. నాకు పింఛన్ వచ్చినప్పటి నుంచి ఇంటి వద్దనే తీసుకుంటున్నాను. ఇప్పుడు సచివాలయం వద్ద ఇస్తాం రమ్మంటున్నారు. రెండు కాళ్లు లేని నేను అంతదూరం ఎలా వెళ్లాలి. మాలాంటి వారికి ద్రోహం చేసి పాపం మూటగట్టుకోవద్దు. జగనన్న, ఎన్నికల కమిషన్ కలుగజేసుకుని ఇంటి వద్దనే పింఛన్ నగదు ఇవ్వాలి.

– పప్పుల సందీప్‌కుమార్, ఇరికేపల్లి

4 శాతం రిజర్వేషన్ తీసివేసే పార్టీలను నమ్మొద్దు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



ఇఫ్తార్ విందులో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: నాలుగు శాతం రిజర్వేషన్ తీసివేస్తామన్న పార్టీలను ముస్లిం సోదరులు నమ్మవద్దు అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 24, 25, 26 వార్డులకు సంబంధించిన ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకులు అధికారంలోకి వస్తే ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్ తీసివేస్తారని చెప్పారు. ఇటువంటి ప్రచారం తన రాజకీయ అనుభవంలో చూడలేదన్నారు. ఎవరైనా రాజకీయాల్లో అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేసే పథకాల గురించి చెబుతారు, ఇక్కడ బీజేపీ నాయకులు ముస్లింలకు ఉన్న రిజర్వేషన్ తీసివేస్తాననటం ఎంతటి దుర్మార్గం అన్నారు. నరసరావుపేట పట్టణానికి పక్కనే ఉన్న చిన్న తురకపాలెం గ్రామంలో 1947 నుంచి 2007 వరకు ఒక్క ఇంజనీర్ కూడా లేరు, ఆ గ్రామం నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఇంజనీరింగ్ కాలేజీ ఉంది, ముస్లింలు ఆర్థిక స్తోమత లేకనే చదువులో వెనుకబడి ఉంటున్నారు. 2007లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెట్టడంతో నేడు అదే చిన్న తురకపాలెం గ్రామంలో 29 మంది డాక్టర్లు అయ్యారు. అంటే రాష్ట్రంలో ముస్లింలు ఎంతగా ఎదుగుతున్నారో ఈ రిజర్వేషన్ ద్వారా తెలుస్తుందన్నారు. అటువంటి రిజర్వేషన్‌ను బీజేపీ వాళ్లు తీసివేస్తానంటే అది వారి అబ్బ సొత్తా అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ముస్లింలకు మేలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, అలాగే గురజాల నియోజకవర్గంలో తనను, పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లింలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, వైస్ చైర్మన్‌లు షేక్ జైలాబ్దిన్, కొమ్ము ముక్కంటి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, కౌన్సిలర్ అన్నెం పద్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల నాగిరెడ్డి, జూలకంటి శ్రీనివాసరావు, అన్నెం బంగారురెడ్డి, కౌన్సిలర్ ఆజిమ్మర శారద, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పీఆర్కే

విజయపురిసౌత్: మాచర్ల మండలం బీకే పాలెం చెంచుకాలనీ, పెద్ద అనుపు చెంచుకాలనీకి చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో బుధవారం మాచర్ల పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పీఆర్కే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్ పీఆర్కే చేస్తున్న కృషికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సావిటి అంబులయ్య, సావిటి వీరాంజనేయులు, సావిటి చిన్న ఆంజనేయులు, సావిటి పెద్ద అంజయ్య, సావిటి బయ్యన్న, వెంకటేశ్వర్లు, శీలం గుండయ్య, పోగుల మల్లిఖార్జున, మల్లేశ్వరరావు, మండ్లి గజ్జలయ్య, శీలం ఇదయ్య, మండ్లి బయ్యన్న, మరో 18 కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల పార్టీ నాయకుడు బూడిద శ్రీనివాసరావు, నాయకులు బూడిద సైదులు, గంగవరపు మల్లయ్య, గంగవరపు కోటేశ్వరరావు, నూన్సవత్ రంగానాయక్, సావిటి మునలయ్య, శీలం బయ్యన్న, వెంకన్న, జటావత్ హనుమానాయక్ ఉన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

విజయపురిసౌత్: మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో గురువారం ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

జగనన్నకు తోడుగా.. మేము సైతం



ఎంపీడీవో శ్రీనివాసరెడ్డికి రాజీనామా లేఖలు సమర్పిస్తున్న వలంటీర్లు

కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఐదుగురు వలంటీర్లు తాము వలంటీర్ విధుల నుంచి తప్పుకుంటున్నామని తెలుపుతూ ఎంపీడీవో జి.శ్రీనివాసరెడ్డికి బుధవారం రాజీనామా లేఖలను అందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలసి తోడుగా నడిచేందుకు రాజీనామా చేసినట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించిన వలంటీర్ అవకాశం వల్ల గడచిన కాలంలో అవ్వాతాతలు, దివ్యాంగులు, ఇతరులకు ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు వారి ఇళ్లకే వెళ్లి అందించడం జరిగిందని ఇలా తమ పరిధిలో ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొంటూ ఎంతో తృప్తి పొందామన్నారు. అలాంటిది తమను ఎన్నికల కమిషన్ పింఛన్ల పంపిణీ బాధ్యత నుంచి తప్పించడంతో పూర్తి స్థాయిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నడవాలని నిర్ణయించుకొని రాజీనామా ఇచ్చామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. రాజీనామా చేసిన వారిలో మొగిలి వెంకటరావు, ఇరికెదిండ్ల మరియమ్మ, కాంద్రకొండ వీరేశ్వరరావు, అంబేపల్లి శివనాగరాజు, చీమలదిన్నె చిన వెంకటేశ్వర్లు ఉన్నారు.

వలంటీర్ల రాజీనామా

దాచేపల్లి : మండలంలోని కేసానుపల్లి, తక్కెళ్లపాడుకి చెందిన ఇద్దరు వలంటీర్లు బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైనికుల్లా పనిచేసేందుకు కేసానుపల్లికి చెందిన వలంటీర్ మెహిన్ షరీఫ్, తక్కెళ్లపాడుకి చెందిన టంటం నరసింహారావు వలంటీర్ బాధ్యతల నుంచి తప్పుకుని రాజీనామా పత్రాలను ఎంపీడీవో వెంకటనారాయణమ్మకి బుధవారం అందజేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు శక్తివంచన లేకుండా పనిచేశామని, జగనన్నని రెండోసారి సీఎం చేసేందుకు తాము ప్రజాక్షేత్రంలో పనిచేస్తామని వారు చెప్పారు.

తురకపాలెం వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

మాచవరం: మండలంలోని తురకపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని 15 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సత్వర సేవలు అందించాలని వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసారని ఈ సందర్భంగా వలంటీర్లు అన్నారు. గౌరవ వేతనంతో ప్రజలకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు అందిస్తున్న వలంటీర్లపై ప్రతిపక్ష టీడీపీ కూటమి అక్కసు వెళ్లగక్కుతూ కక్ష పెంచుకొని, వలంటీర్లను ప్రజా సేవకు దూరం చేసేందుకు అనేక కుట్రలు పన్నిందని విమర్శించారు. ఎన్నికల వేళ పింఛన్‌దారులకు పింఛన్లు అందకుండా చేసి, కష్టాల పాలు చేసిందన్నారు. ఎన్నికల నిబంధనల పేరుతో పలుమార్లు టీడీపీ శ్రేణులు వలంటీర్లపై అధికారులకు ఫిర్యాదులు చేయడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం లాంటి పనులు చేస్తూ వలంటీర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అందుకే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో గ్రామ సచివాలయ పరిధిలోని 15 మంది వలంటీర్లు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ పట్ల అంకిత భావంతో పని చేస్తూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తమ రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శికి సమర్పించినట్లు తెలియజేశారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు సహకరించండి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు
- రిటర్నింగ్ అధికారి ఎ.శ్యాంప్రసాద్



వెల్దుర్తి: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని గుండ్లపాడు, గొట్టిపాళ్ళలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలలో ఆర్‌వో శ్యాంప్రసాద్, పోలీసులతో కలిసి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలోని వీధుల్లో తిరిగి ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరికీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వివరించారు. రాజకీయ పార్టీలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే హక్కు ఓటర్లపై ఉందన్నారు. గతంలో జరిగిన ఘర్షణలను దృష్టిలో పెట్టుకొని ఈ రెండు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల సీఐలు పి.శరత్‌బాబు, సురేష్, తహసీల్దార్ చంద్రశేఖర్, డీటీ రాజశేఖర్ నాయక్, వీఆర్‌వో వెంకట్రావు, సెక్టోరియల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు పింఛన్‌దారులు బుద్ధి చెబుతారు



మాచర్ల రూరల్: ప్రతి నెల 1వ తేదీనే రాష్ట్రంలోని 66 లక్షల మంది పింఛన్‌దారులకు ఇంటి వద్దకే పింఛన్ అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించింది జగనన్న ప్రభుత్వం. అవ్వాతాతల మోములో చిరునవ్వును చూడలేక చంద్రబాబు కుట్రతో వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ అడ్డుకోవటం దుర్మార్గమైన చర్యని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండా రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 5 సంవత్సరాలగా ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధుల జీవితాలకు భరోసా కలిస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాల కృషిని జీర్ణించుకోలేని నిమ్మగడ్డ రమేష్ తన కుట్రతో కోర్టు, ఎన్నికల కమిషన్‌ల ద్వారా పింఛన్‌ల పంపిణీ విధానాన్ని అడ్డుకోవటం హేయమైన చర్యని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో మంచి చేసింది ఏమీ లేక, మంచి చేస్తున్న ప్రభుత్వానికి పింఛన్‌దారుల ఆశీర్వాద బలాన్ని చూడలేక కుట్ర రాజకీయాలకు తెరలేపారన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా రాష్ట్రంలో పింఛన్‌దారులు వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటారని, చంద్రబాబుకు తగు రీతిలో బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల కోటిరెడ్డిలున్నారు.